VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 01 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 45



2లో

## కాళేశ్వరం ఎత్తిపోతలే శరణ్యం

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సిఎం

విద్యార్థులు రోడ్డెక్కినా చలనం లేదు

పురుగుల అన్నంతో విద్యార్థులకు నరకం

పాలమాకుల కస్తూర్బా విద్యాలయం సందర్శన

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి

హరీశ్‌రావు విమర్శలు



2లో

## ప్రాజెక్టులను ఉపయోగించుకోలేని దద్దమ్మలు

ముందు సాగునీటి సమస్యలు పరిష్కరించండి

జన్మలో ఉత్తమ్ సిఎం కాలేడు: జగదీశ్ రెడ్డి

# దోచిన సొమ్మును విదేశాల్లో దాచారు

## రామగుండంలో 800 మె.వా. విద్యుత్ కేంద్రం

బిఆర్ఎస్ అవినీతితో ప్రజాధనం దుర్వినయోగం

ఏమొహం పెట్టుకుని కెసిఆర్ మళ్లీ వస్తారు

2 లక్షల రుణమాఫీచేసి చూపించాం

రామగుండం బహిరంగ సభలో డిప్యూటి సిఎం భట్టి



పెద్దపల్లి: బీఆర్ఎస్ నేతలు దోచిన సొమ్మును విదేశాల్లో దాచిపెట్టారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. రామగుండం బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. ఏ మొహం పెట్టుకుని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారని విమర్శించారు. రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ కానీ రైతులెవరూ అధైర్య పడొద్దని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలో ప్రజల మనసులు గెలుచుకుందన్నారు భట్టి. ఉద్యోగులకు ప్రతి నెల ఫస్ట్ కే జీతాలిస్తున్నామని చెప్పారు. రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పాం చేసి చూపించామన్నారు. కార్మికుల సంక్షేమం కోసం రూ. కోటితో ఇన్సురెన్స్ చేశామన్నారు. విద్యుత్ కార్మికులు 24 గంటలు పనిచేస్తున్నారని చెప్పారు. థర్మల్ పవర్ ప్రాజెక్టు పెడ్తాం.. సోలార్ పవర్ ప్రాజెక్టు తెస్తామన్నారు భట్టి. పవర్ సర్ ప్లస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ను అమ్ముతామన్నారు. సోలార్ పవర్ ఎ÷-లాంట్ లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏటా మహిళలకు 20 వేల వడ్డీలేని రుణాలిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు పెడతామన్నారు. గురుకులాల్లో చదివే బిడ్డలకు బెస్ట్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ కట్టి తీరుతామన్నారు. సంపద మొత్తం ప్రజలకు పంచిపెడుతున్న ప్రభుత్వం తమదన్నారు. సింగరేణి ప్రజలు ఎంతో కష్టపడి పనిచేస్తేనే.. దేశం, రాష్ట్రంలో వెలుగులు ఉంటాయని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. గోదావరిఖనిలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో శ్రీధర్‌బాబు మాట్లాడారు. రూ. 8వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. 'ఈ ప్రాంత యువతకు ఉపయోగపడేలా నైపుణ్య శిక్షణ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం, దీనికి కోసం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఎంతో కృషి చేశారు. వచ్చే ఏడాది వెయ్యి మందికి శిక్షణ ఇచ్చేలా ఈ సెంటర్‌ను అభివృద్ధి చేస్తాం.గత తొమ్మిదేళ్లలో రైతులు, సింగరేణి కార్మికులకు దగా జరిగింది. చెప్పినమాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రూ.2లక్షలలోపు ఉన్న రుణాలు మాఫీ చేశాం. సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా మాఫీ జరగకపోతే సరిచేసి పూర్తి చేస్తాం. రుణమాఫీ జరగలేదని భారాస నాయకులు రెచ్చగొడుతున్నారు. రుణమాఫీ ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.

## జెన్‌కోనే నిర్మించాలి: టీజాక్

హైదరాబాద్: రామగుండంలో కొత్తగా నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రంను తెలంగాణ జెన్‌కోనే సొంతంగా నిర్మించాలని రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి(టీజాక్) డిమాండ్ చేసింది. జెన్‌కోలో సాంకేతిక నైపుణ్యం, సమర్థ ఇంజనీర్లు, అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని తెలిపింది. ఇప్పటికే రామగుండంలో మూసేసిన పాత విద్యుత్కేంద్రంలో 560 ఎకరాల భూమి తక్షణమే అందుబాటులో ఉందని వివరించింది. తగినంత బొగ్గు అందుబాటులో ఉన్న గని ప్రాంతంలో ఉన్నందువల్ల ఇంధన రవాణాఛార్జీలు చాలా తక్కువగా ఉంటాయని జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్‌రావు, వైస్ ఛైర్మన్‌లు వజీర్, అనిల్ కుమార్, సదానందంలు శనివారం సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## నేరుగా రంగంలోకి దిగుతున్న రంగనాథ్

ఖానామెట్ ఈదులకుంట ఆక్రమణల పరిశీలన

అప్పా చెరువులో ఆక్రమణల కూల్చివేత




హైదరాబాద్: శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ సర్వే నెంబరు 7లోని ఈదులకుంటను హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ పరిశీలించారు. 6 ఎకరాల 5గుంటల విస్తీర్ణంలో ఉన్న ఈ కుంట కబ్జాకు గురైనట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. మట్టితో ఆక్రమణదారులు కుంటను పూడుస్తు న్నారని స్థానికులు సమాచారమందించడంతో శనివారం సాయంత్రం ఈదులకుంటను.. కమిషనర్ స్వయంగా పరిశీలించారు. దీనిపై అధికారులతో సంప్రదించి తదుపరి చర్యలు తీసుకుంటామని రంగనాథ్ తెలిపారు. అప్పా చెరువు ఆక్రమణల కూల్చివేతపై హైడ్రా ప్రకటన విడుదల చేసింది. అప్పా చెరువు శాటిలైట్ మ్యాప్‌ను అధికారులు విడుదల చేశారు. ఎఫ్ టీఎల్ పరిధిలో అక్రమంగా 13 షెడ్లు నిర్మించారని, ఉదయం నుంచి షెడ్ల కూల్చివేత కొనసాగుతోందని తెలిపారు. గగన్ పహాడ్ వద్ద ఉన్న అప్పా చెరువు 35 ఎకరాల విస్తీర్ణంలో ఉండేదని, అందులో 3 ఎకరాలు ఆక్రమించి షెడ్లు నిర్మించారని పేర్కొన్నారు. ఆక్రమణకు గురైన 3 ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్నట్టు హైడ్రా తెలిపింది. ఇదిలావుంటే హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. గగన్‌పహాడ్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు.

అప్పాచెరువు

ఎఫ్‌టీఎల్ పరిధిలో వీటి నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు.



# వర్షాలతో అప్రమత్తం



## ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలి

## వరదప్రాంతాల్లో ప్రజలను హెచ్చరించండి

## వర్షాల నేపథ్యంలో కలెక్టర్లకు సిఎస్ సూచనలు

హైదరాబాద్: వర్షాల వల్ల ఎలాంటి ఆకస్మిక విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ, సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండురోజులు పాటు అంత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ÷ర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణతో పాటు సరిహద్దుల్లోనూ భారీ వర్షాలు

కురుస్తున్నాయన్నారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భారీ వర్షాలు, వరదలతోనే తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలన్నారు. గ్రామాలు, పట్టణాలలోని మంచినీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్, విజయవాడలో ఉన్నాయని.. ఎలాంటి అవసరం ఉన్నా ముందస్తు

సమాచారం ఇస్తే పంపిస్తామన్నారు. గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతాల్లోని జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

భారీ వరదలు,

వర్షాలతో కొన్ని

చోట్ల చెరువులకు స్థానికులు గండ్లు పెట్టే అవకాశం ఉందని, దాంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

అలాంటి చర్యలకు పాల్పకుండా నీటిపారుదల శాఖ అధికారులచే పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్, నీటిపారుదల శాఖ,

విపత్తుల నిర్వహణశాఖ, పంచాయతీ రాజ్‌శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మాన్‌సూన్ ఎమ్జ్గ÷న్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు మ్యాన్‌హోల్స్‌ను తెరవకుండా నిఘా వేయాలన్నారు.



## బార్లు పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు

2లో






## కాళేశ్వరం ఎత్తిపోతలే శరణ్యం నీరు సముద్రంలో కలవకుండా చూడాలి

**నిజామాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం పంతానికి పోయి రైతులకు అన్యాయం చేయొద్దని మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి హితవు పలికారు. నీళ్లు ఎత్తిపోయడం లేదని, ఎల్లంపల్లి ద్వారా నీళ్లు ఎత్తిపోసి వెంటనే మిడ్‌మానేరు, ఎల్ఎండీ జలాశయాలను నింపాలని సూచించారు. కాంగ్రెస్ సర్కారు అనాలోచిత నిర్ణయంతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నదని మండిపడ్డారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతుల సాగునీటి కష్టాలు తీరిస్తే.. ఆయనపై కోపంతో రేవంత్ సర్కారు రైతుల నోట్లో మట్టికొడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం మోటర్లను ఆన్‌చేసి ఎత్తిపోతలు ప్రారంభిస్తే రైతులు కేసీఆర్‌ను గుర్తుచేసుకుంటారనే అక్కసుతోనే కాంగ్రెస్ సర్కారు కాళేశ్వరం నీటిని సముద్రంపాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోయినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ వద్ద లక్ష 75 వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్నదని, అయినా సర్కారుకు సోయిలేదన్నారు. మేడిగడ్డ బరాజ్ గేట్లు మూయకున్నా కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా నీళ్లు ఎత్తిపోయవచ్చని నీటిపారుదలశాఖ అధికారులే చెబుతున్నారని వెల్లడించారు. వర్షాలు లేక పోవడంతో ఎల్ఎండీ రిజర్వాయర్ ఇప్పటికీ నిండలేదని, ఎల్లంపల్లి ద్వారా నీటిని ఎత్తిపోసి మిడ్‌మానేరు, ఎల్ఎండీ జలశాయాలను నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకతీయ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేస్తే కుంటలు, చెరువులు నిండి భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. తమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం కొర్రీలు పెడితేనే కాళేశ్వరం ప్రాజెక్ట్ రీ డిజైన్ చేసి మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. మేడిగడ్డ వద్ద నిత్యం నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటుంది కాబట్టే ఇంజినీరింగ్ అధికారుల సూచనల మేరకే అక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు స్పష్టం చేశారు.

## రాష్ట్రంలోనూ హైడ్రా తరహా చర్యలు

**హైదరాబాద్:** హైదరాబాద్ తరహాలో రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. చెరువులు, కుంటలు, నాలాలు, ఇతర నీటి వనరుల పరిరక్షణ కోసం నడుం బిగించాలని అధికార, విపక్ష పార్టీలు కూడా కోరుకుంటున్నాయి. కబ్జాల నుంచి చెరువులు, భూములను కాపాడుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ క్రమంలో వాల్టా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు రాష్ట్ర సర్కారు సిద్ధమవుతున్నది. హైడ్రా తరహాలోనే జిల్లాలు, మండలాలు, గ్రామాల్లోనూ అథారిటీలను ఏర్పాటు చేయాలనే డిమాండ్ నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. వాస్తవానికి నీటి వనరుల ఆక్రమణలను అడ్డుకునేందుకు, కూల్చేందుకు వాల్టా ద్వారా ఏర్పాటైన కమిటీలకు విస్తృతాధికారాలు ఉన్నప్పటికీ.. చట్టం అమలులో గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. చివరికి వాల్టా అనగానే.. ఇష్టారాజ్యంగా బోర్లు వేయకుండా నిరోధించే, చెట్లు నరకకుండా అడ్డుకునే చట్టంగానే దాన్ని పరిమితం చేశారు.

ఈ చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలతో చెరువులు, కుంటలు, నాలాల వెంట వెలిసిన అక్రమ నిర్మాణాలను తొలగించే అవకాశం ఉన్నప్పటికీ.. వాల్టా అథారిటీల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించారు. ఫలితంగా గత పదేండ్లలో ఆక్రమణలు పెరిగి చెరువులు, కుంటలు కుంచించుకుపోయాయి.

నీటి వనరుల పరిరక్షణ, మట్టి, ఇసుక అక్రమ తవ్వకాల నివారణ, చెట్ల నరికివేత నిరోధం కోసం ఉమ్మడి

ఏపీలో తీసుకొచ్చిన ఏపీ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ - 2002ను తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్ - 2002గా గత ప్రభుత్వం 2014లోనే అడాప్ట్ చేసుకుంది. ఇందులో ప్రధానంగా సెక్షన్ 23(1) ప్రకారం.. చెరువులు, కుంటలు, నాలాల వంటి నీటి వనరులను వారసత్వ వనరుగా , పరిరక్షణ ప్రాంతాలుగా గుర్తించి, వాటిని నిర్మించిన ఉద్దేశానికి భంగం కలగకుండా నిరోధించే అధికారం వాల్టా అథారిటీకి ఉంటుంది. అలాగే, చెరువులు, కుంటలు, నాలాలు, రిజర్వాయర్లు ఇతర నీటి వనరులపై సర్వే నిర్వహించి, శాశ్వత ప్రాతిపదికన హద్దులను గుర్తించడం, ఆక్రమణలను తొలగించడం, నిరోధించడం, నీటి వనరుల్లో కలుషితాలు, వ్యర్థాలు కలవకుండా చూడడం ఈ అథారిటీల బాధ్యత. కాగా, హైడ్రా బాధ్యతలను సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ రంగనాథ్?కు అప్పగించిన తరహాలోనే నీటి వనరుల బౌండరీ గుర్తించి, ఆక్రమణలను నిరోధించే లేదా తొలగించే అధికారాన్ని వాల్టా అథారిటీకి కల్పించి.. ఎవరైనా ఆఫీసర్ అప్పగించాలని సర్కారు భావిస్తున్నట్టు తెలిసింది. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర, జిల్లా, డివిజనల్, మండల స్థాయిలో తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్, ట్రీస్ అథారిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయి అథారిటీ ఎక్స్ అఫీషియో చైర్ పర్సన్ గా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, వైస్ చైర్ పర్సన్ గా చీఫ్ సెక్రటరీ వ్యవహరిస్తారు. ఎమ్మెల్యేలు, వివిధ శాఖల సెక్రటరీలు, ఎన్జీవో ప్రతినిధులు, నిపుణులు సహా 22 మంది సభ్యులుగా ఉంటారు. ఎక్స్ అఫీషియో సభ్యులుగా అసెంబ్లీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలను ప్రభుత్వం నామినేట్ చేయాలి. అందులో ఒకరు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఎమ్మెల్యే ఉండాలి. రాష్ట్ర అగ్రికల్చర్, ఇరిగేషన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, రూరల్ వాటర్ సప్లై, పంచాయతీరాజ్, అటవీ, పర్యావరణ శాఖలకు చెందిన సెక్రటరీలతోపాటు ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ఎక్స్ అఫీషియో మెంబర్లుగా వ్యవహరిస్తారు. వీరితోపాటు లైఫ్, ఎర్త్ సైన్సెస్, ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్లకు చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు, నీరు, భూసారం ఆర్థిక రంగాల్లో ముగ్గురు నిపుణులను

సభ్యులుగా నియమించాల్సి ఉంటుంది. అలాగే, సహజ వనరుల పరిరక్షణ కోసం పనిచేసే ఐదుగురు నాన్ అఫీషియల్ పర్సన్స్ ను సభ్యులు నియమించాలి. ఎస్సీ, ఎస్టీ, మహిళా కేటగిరీల నుంచి వీరిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఎక్స్ అఫీషియో మెంబర్ సెక్రటరీగా గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ వ్యవహరిస్తారు. ఇదే పద్ధతిలో జిల్లాస్థాయిలో వాల్టా అథారిటీ ఎక్స్ అఫీషియో చైర్ పర్సన్ గా కలెక్టర్, ఎక్స్ అఫీషియో మెంబర్ గా ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు.. ఇందులో ఒకరు ప్రధాన ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉంటారు.

## పటాన్‌చెరులో హైడ్రా కమిషనర్ పర్యటన

హైదరాబాద్: నగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పంజా కొనసాగుతోంది. ఇప్పటికే పలు చోట్ల కూల్చివేతలు చేపట్టారు. శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పటాన్‌చెరులో సుడిగాలి పర్యటన చేపట్టారు. స్థానిక సాకి చెరువును పరిశీలించారు. ఇక్కడ కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. ఇప్పటికే చెరువులో 18 అక్రమ కట్టడాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. చెరువు వద్ద తూములు బంద్ చేసి ఇన్‌కోర్ సంస్థ అపార్టుమెంట్ కట్టినట్లు ఆరోపణలు

ఉన్నాయి. ఈ అపార్టుమెంట్‌ను రంగనాథ్ పరిశీలించారు. వైకాపా అధ్యక్షుడు జగన్‌కు నోటీసుల ప్రచారంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. సోషల్‌మీడియాలో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇదిలావుంటే హైడ్రా బుల్డోజర్ చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారి పైకి మళ్లిన విషయం తెలిసిందే. అసలు చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరనేది ఆరా తీసి మరీ 50 మందికి పైగా అధికారులను జాబితాను తయారు చేయడం జరిగింది. మొత్తానికి అధికారుల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా సైబరాబాద్




ఈవోడబ్ల్యూ వింగ్ అధికారులు ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశారు. వారిలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏకు చెందిన అధికారులు ఉన్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధామ్స్.. బాచుపల్లి ఎంఆర్ఓపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే మేడ్చల్ మల్కాజ్‌గిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్ పై కేసు నమోదైంది. హైడ్రా సిఫారసుల మేరకు ఆయా అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. హైదరాబాదులో చెరువుల్లో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో కేసులను సీపీ అవినాష్ మహంతి నమోదు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫుల్ పవర్స్‌తో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో 72 బృందాలను ఏర్పాటు అయ్యాయి. అదనపు సిబ్బందితో హైడ్రా మరింత స్టాం÷-రగ్‌గా తయారైంది. ఇకపై నోటీసుల నుంచి కూల్చివేతల వరకూ అన్ని హైడ్రా డైరెక్షన్‌లోనే జరగనున్నాయి. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ సైతం ఏర్పాటు కానుంది. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో నోటీసులు ఇప్పించగా.. ఇకపై హైడ్రా పేరుతోనే నోటీసులు జారీ కానున్నాయి. ముందుగా చెరువుల్లో నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. వారందరినీ హిట్ లిస్ట్‌లో చేర్చి మరీ చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే 50 మంది అధికారుల చిట్టాను సిద్ధం చేసిన హైడ్రా అధికారులు ఇప్పుడు ఆరుగురిపై ఏకంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

మరోవైపు మియాపూర్ అక్రమ కట్టడాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. మియాపూర్ చెరువులో అక్రమ కట్టడాలు చేసిన బిల్డర్‌పై కేసు నమోదు చేశారు. మ్యాప్స్ ఇన్ఫ్రా యజమాని సుధాకర్ రెడ్డి పై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. మ్యాప్స్ కంపెనీ సుధాకర్ రెడ్డితో పాటు పలువురిపై అధికారులు కేసులు నమోదు చేశారు. హైడ్రా సిఫార్సు మేరకు అధికారులు కేసులు నమోదు చేయడం జరిగింది.

ఎర్రగుంట చెరువులో ఆక్రమణలు చేసి బహుళ అంతస్థు భవనాలను మ్యాప్స్ నిర్మించింది. ఈర్ల చెరువులో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించిన ముగ్గురు బిల్డర్స్‌పై కేసులు నమోదయ్యాయి. స్వర్ణలత, అక్కిరాజు శ్రీనివాసులుపై రెవెన్యూ అధికారులు కేసు నమోదు చేశారు. ఈర్ల చెరువులో అక్రమంగా బహుళ అంతస్తులను ముగ్గురు బిల్డర్స్ నిర్మించారు.

## బార్లు పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్:** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో శుక్రవారం అర్ధరాత్రి పబ్బులు, బార్లలో దాడులు చేశారు. తెలంగాణ నార్కొటిక్ బ్యూరో, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా 25 పబ్బుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. 107 మందికి డ్రగ్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఆరుగురు డ్రగ్స్

తీసుకున్నట్లు నిర్ధరణ అయింది. శుక్రవారం రాత్రి 11 గంటల నుండి ఒంటి గంట వరకు తనిఖీలు కొనసాగాయి. మరోచోట గంజాయి పరీక్షల్లో ఇద్దరికి పాజిటివ్‌గా నిర్ధరణ అయింది. రంగారెడ్డి జిల్లాలోని బార్లలో మరో ముగ్గురు వ్యక్తులకు పాజిటివ్‌గా తేలింది. ఈ దాడులకు సంబంధించి తెలంగాణ నార్కొటిక్ బ్యూరో పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.



## రేవంత్‌రెడ్డి ఫెయిల్యూర్ సిఎం

**రంగారెడ్డి:** రేవంత్ రెడ్డి యూ ఆర్ ఏ ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్.. నువ్వు పూర్తిగా విఫలం అయిపోయావు అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యాశాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉంది, సోషల్ వెల్ఫేర్ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే నువ్వు ఫెయిల్యూర్ చీఫ్ మినిస్టర్ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ మాటలు కోటలు దాటుతాయి.. చేతల్లో మాత్రం శూన్యం. విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ సీఎం దగ్గరే ఉన్నాయి. కానీ హాస్టల్ విద్యార్థులకు అందాల్సిన కాస్మోటిక్ ఛార్జిలు అందడం లేదు. మెస్ బిల్లులు విడుదల చేయడం లేదు. పిల్లలకు పురుగులతో కూడిన అన్నం పెడుతున్నారు. మీ శాఖలోనే ఈ రకంగా జరుగుతుంటే యూ ఆర్ ఏ ఫెయిట్యూర్ చీఫ్ మినిస్టర్. యూ ఆర్ ఫెయిల్ టేక్ కేర్ ఆఫ్ ద స్కూల్స్ అండ్ రెసిడెన్సియల్స్ స్కూల్స్.. నీవు పూర్తిగా విఫలం అయ్యావు. మాటలు కాదు.. యాక్షన్‌లో చేసి చూపించు. పిల్లల గురించి ఆలోచించు అని హరీశ్‌రావు సూచించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఎలా గుంజుకుందాం.. ప్రతిపక్షాల గొంతు ఎలా నొక్కుదాం.. ఎలా ఇబ్బంది పెడుదామని ఆలోచిస్తున్నావు.. పాలన వదిలిపెట్టావు. నేల విడిచి సాము చేస్తున్నవ్. పిల్లలకు కడుపు నిండా అన్నం పెట్టు. చక్కగా చదువు చెప్పే పని చేయ్. ఆ పని చేత కాదు. మాట్లాడితే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టే పని చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ పిల్లలను చూసి సోయి తెచ్చుకుని గురుకులాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ఈ ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని నిలదీశారు. ఆడపిల్లలు రెండు కిలోమీటర్లు నడిచి జాతీయ రహదారి మీద ధర్నా చేస్తే ఈ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు స్పందన లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల బాధ తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాం. పిల్లల కళ్లలో నీళ్లు కారిపోతున్నాయి. దుఃఖాన్ని ఆపులేకపోతున్నారు.



# అత్యాచారాలకు ఉరిశిక్షే బెటర్ !

అత్యాచారాలకు ఉరిశిక్షే సరైనదన్న అభిప్రాయం ఇప్పుడు సర్వత్రా వినిపిస్తోంది. మహిళల దగ్గర నుంచి పాలకుల వరకు ఇదే చెబుతున్నారు. అలాగే మమతా బెనర్జీ కూడా ఇదే విషయాన్ని ముందుంచారు. నిజంగానే ఉరిశి విధించాల్సిందే. మనదేశంలో స్త్రీని గౌరవంగా చూసుకునే ఆచారం నుంచి ఇప్పుడు అత్యాచారం వైపుకు వెళుతున్నాం. నిజంగానే మన చట్టాలను కఠినతరం చేసుకోవాల్సి ఉందని వరుస ఘటనలు మనలను హెచ్చరిస్తున్నాయి. అత్యాచారాలకు పాల్పడినవారిని వారంలోగా బహిరంగంగా ఉరితీయాలి. అప్పుడే మృగాళ్లకు భయం పుడుతుంది. అత్యాచారం చేయాలంటేనే వణికి పోయేలాగా మన చట్టాలను కఠినం చేసుకోవాల్సిన అసవరాన్ని తాజాగా కోల్‌కతా ఘటన చెబుతోంది. కొంతమంది గ్యాంగుగా అభయను చెరిచి హత్య చేశారు. అందులో ఓ మహిళా స్నేహితురాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అత్యాచారం చేసిన వారికి ఆమె సహకరించినట్లు సోషల్ మీడియా కోడై కూస్తోంది. కానీ ఒక వ్యక్తిని బలిచేసి అతడి చుట్టూ నాటకాన్ని తిప్పుతున్నారు. ఇంతగా అధికార యంత్రాంగం ఉన్న మనదేశంలో అక్కడ ఏం జరిగిందో గుర్తించి ఇంకా శిక్షించలేక పోతున్నాం. ఉరిశిక్ష వేయాలంటున్న మమతా బెనర్జీ ముఖ్యమంత్రిగా ఉన్నా...ఏమీ చేయలేకపోతున్నారు. శారీరకంగా పురుషుడి కంటే బలహీనురాలైన స్త్రీని మృగాళ్లు వెన్నాడుతున్నా..ఇంకా చూస్తూ కూర్చోవడం సరికాదు. నీతి వాక్యాలు పలుకుతున్న పాలకులు వెంటనే తగిన చొరవ తీసుకోవాలి. కోల్‌కతాతో ఇక గుణపాఠం కావాలి. దేశానికి ఒక సందేశం వెళ్లాలి. అత్యాచారం అంటే జడుసుకునేలా..ప్రాణాలు వదులు కోవాల్సిందే అన్న రీతిలో కఠిన శిక్షలు పడాలి. లింగ సమానత్వం గురించి మాట్లాడుతున్న వారు మృగాళ్ల గురించి మాట్లాడాలి. ఏ నేరానికైనా ముఖ్యంగా స్త్రీల మీద, బలహీనవర్గాల మీద జరిగే అకృత్యాలకు శిక్షలు చాలా కఠినంగా ఉండాలి. చిన్న, పెద్ద ఏ నేరాలైనా భయపెట్టే శిక్షలు, వాటి అమలు సరిగ్గా ఉన్నప్పుడే సమాజం బాగుపడుతుంది. ఎలాంటి కేసులో అయినా ఒకక్క నేరస్థుడు కూడా తప్పించుకోలేదన్నట్లుగా చట్టాలు, న్యాయవ్యవస్త ఉండాలి. నేరస్థులకు ఉరిశిక్షలు అమానవీయం అని చెప్పేవాళ్లను బహిష్కరించాలి. అలా అయితే మరి అమాయకులను చంపడం అమానవీయం కాదా అన్నది చర్చించాలి. 30 ఏండ్ల కిందట గుంటూరు దగ్గర దుండగులు బస్సుకు నిప్పు పెట్టిన సంఘటనలో 27 మంది సజీవ దహనమయ్యారు. ఆ దుండగుల న్యాయవాది వారిని ఉరి తీయకూడదని వాదించాడు. న్యాయానికే వారికి శిక్ష వేసే హక్కు లేనప్పుడు, పక్కవారిని చంపే హక్కు సామాన్యులకు ఉందా? బతికే హక్కు దుండగులకే ఉంటే మరి ఆ 27 మందికి బతికే హక్కు లేదా? ఇటువంటి వెర్రివాదనలు పక్కనపెట్టి శిక్ష రుజువైన ప్రతివారికి ముఖ్యంగా అత్యాచారం, హత్య వంటి సందర్భాలలో ఉరిశిక్షనే ఖరారు చేయాలి. ఒకసారి ఉరిశిక్ష పడ్డాక అతడిపై మళ్లీమళ్లీ విచారణ జరపకుండా చూడాలి. ఇటువంటి నేరస్థులు ఎంతమందయినా వెరవాల్సిన పనిలేదు. ముఖ్యంగా నేరచిత్ర ఉన్నటువంటి రాజకీయవేత్తలను, నేరచరిత్ర ఉన్న రాజకీయ నాయకులను కూడా ఉరితీయాల్సిందే. అలాంటి వారు పాలకులు అయితే శిక్షలు పడొద్దని కోరుకుంటారు. కలకత్తాలో నిరసన తెలుపుతున్న బీజేపీ వారు గురివింద గింజల్లా ప్రవర్తిస్తున్నారు. నిందితులెవరైనా కఠిన శిక్షలుంటేనే న్యాయం, ధర్మం పాటింపబడతాయని గ్రహించాలి. మానవత్వం కంటే, శిక్షలే ముఖ్యమని గుర్తించాలి. కసబ్ లాంటి వాడిని మేపి, ఏళ్లు కాలం గడిపి ఘనంగా మన న్యాయవ్యవస్త ఉందని చాటుకోవాల్సిన పనిలేదు. వెంటనే ఖతం చేయడమే శిక్షగా చూడాలి. దేశంలో మహిళలపై జరిగిన దారుణ అత్యాచారాల కేసుల్లో కేవలం 30 శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతున్నాయంటే మన నేర ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఎంత అధ్వాన్నంగా ఉందో


గమనించాలి. అత్యాచారాలు చేసిన 72 శాతం నిందితులు నేర వ్యవస్థలో డొల్లతనాన్ని అసరాగా చేసుకొని నిర్దోషులుగా బయటపడు తున్నారు. ఈ నేపథ్యంలోనే కోల్‌కతా రేప్ కేసును చేపట్టడంలో మొదటి నుంచి జరిగిన తప్పులు ఆ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆందోళనలకు దారి తీస్తోంది. అత్యాచార నిందితులకు సకాలంలో శిక్షలు పడకపోవడం వల్లనే కోల్‌కతా ఘటన జరిగిన వెంటనే దేశం యావత్తూ ఆందోళనకు దిగింది. చివరకు మమతాబెనర్జీ రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు దారి తీస్తున్నాయి. అలాగే ఏటా 30,000 కు పైగా అత్యాచారాలు జరుగుతున్నట్లు గణాంకాలు చూస్తుంటే ఆందోళన కలిగించే విషయమే కాకుండా, నేర న్యాయవ్యవస్థలోని పోలీస్, ప్రాసిక్యూషన్, కోర్టులు, జైళ్లుఈ నాలుగు విభాగాల పనితీరు లోని డొల్లతనాన్ని ప్రశ్నిస్తోంది. దేశంలో ప్రతి పది నిమిషాలకు ఒక బాలికపై అత్యాచారం జరిగిందని తెలుసుకోవచ్చు. ఇన్ని జరుగుతున్నా నేరవ్యవస్థలోని నాలుగు విభాగాలు పోలీస్, ప్రాసిక్యూషన్, కోర్టులు, జైళ్లు త మ విధుల్లో

సామూహిక వైఫల్యం

చెందితే నేరస్థుల హృదయాల్లో శిక్ష అంటే ఏమాత్రం భయం ఉండడం లేదు. దర్యాప్తు ప్రారంభదశలో నేరం నమోదు ఆలస్యమైతే తప్పు చేసినట్టే. కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో ఎఫ్ఐఆర్ నమోదు 14 గంటలు ఆలస్యమైంది. అంతేకాకుండా క్రైమ్‌సీన్‌ను రక్షించ కుండా ధ్వంసం చేశారు. దీంతో అనేక అనుమానాలు పెరిగి దర్యాప్తునే శంకించ వలసిన పరిస్థితి ఏర్పడింది.

బద్లాపూర్ కేసులో

కూడా ప్రజల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్న తరువాత పోలీస్‌లు దర్యాప్తుకు రంగంలో దిగారు. ఎఫ్ఐఆర్ నమోదులో వాంగ్మూలాలు రికార్డు చేయడంలో విపరీతమైన జాప్యం చేయడంపై బొంబాయి హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. శిక్ష అమలులో విపరీతమైన జాప్యం చేస్తే బాధితులకు సకాలంలో న్యాయం అందించలేని వారవుతారు. అందుకే అత్యాచార కేసుల్లో ముందుగా కఠిన శిక్షలకు పూనుకోవాలి. వారం పదిరోజుల్లోగా కేసులను తేల్చేసి దోషులను బహిరంగంగా ఉరితీయాలి. అత్యాచార నిందితుడి ఆస్తులు లాగేసుకోవాలి. ఇలా కఠిన శిక్షలు అమలు జరిగితే తప్ప దేశంలో ఇలాంటి అరచాకాలను అడ్డుకోలేం.



# భారీ వర్ష సూచన "రెడ్ అలర్ట్"

## అప్రమత్తంగా ఉండాలి. అధికారులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశాలు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 31**



: రానున్న రెండు రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన దృష్ట్యా, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ శనివారం సాయంత్రం సెల్ కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్టీసీ, ఇరిగేషన్, వైద్యారోగ్యం తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాగాల 48 గంటలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువులు, వాగులు, కుంటల్లోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా చెరువులకు గండ్లు పడకుండా నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, తదనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా కార్యస్థానాల్లో ఉంటూ పరిస్థితులను నిశితంగా పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చూడాలన్నారు.

ఇంజనీరింగ్ విభాగాల అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా వర్షాల వల్ల ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సమాచారం అందించేలా సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో సమర్థవంతంగా పని చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల వద్ద బస్సులు జాగ్రత్తగా నడిపేలా ఆర్టీసీ డ్రైవర్లను అప్రమత్తం చేయాలని ఆర్ఎంకు సూచించారు. అవసరమైతే వరద ప్రవాహం ఏర్పడే ప్రాంతాల మీదుగా వాహనాల రాకపోకలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో డ్రైనేజీలు, మ్యాన్ హోల్స్ కూరుకుపోయి వర్షపు జలాలు ఎక్కడికక్కడ నిలిచిపోయే అవకాశాలు ఉన్నందున, ముందస్తుగానే వాటిని శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టరేట్ తో పాటు ఆయా కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లు 24 గంటల పాటు పనిచేసేలా అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, ఏదైనా సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. ఏ చిన్న నిర్లక్ష్యానికి సైతం తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ఎగువ ప్రాంతాల నుండి వరద ప్రవాహం వచ్చి చేరే అవకాశం ఉన్నందున శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఎవరు కూడా చేపల వేటకు ప్రాజెక్టులు, చెరువులు, నదులలో వెళ్లకుండా కట్టడి చేయాలని, ఆదివారం సెలవు దినమైనందున విద్యార్థులు, యువకులు ఈత సరదా కోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా నిలువరించాలని కలెక్టర్ సూచించారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీపీఓ తరుణ్ కుమార్, సీపీఓ మల్లికార్జున్, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ కు ఘనంగా వీడ్కోలు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 31**



జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (ఏ.ఆర్.ఈ) విభాగంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ చేసిన ఎం.డీ.రవూఫ్ కు ఆ శాఖ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. దాదాపు ముప్పై సంవత్సరాల పాటు రవూఫ్ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సుభాష్ నగర్లోని ఏ.ఆర్.ఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పూల మాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. సమాచార శాఖలో ఆయన అందించిన సేవలను సహచర అధికారులు, సిబ్బంది కొనియాడుతూ, శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. తన ఉద్యోగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి రవూఫ్ కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరి తోడ్పాటుతోనే తాను ఎలాంటి రిమార్క్ లేకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించగలిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సమాచార ఇంజనీర్ ఉమేష్ చంద్రారావు, రిటైర్డ్ అధికారి కె.రాములు, డీపీఆర్ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మాజిద్, బాలాజీ, హైమద్ పాషా, సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

## టియూలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.

### ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదలకు పిడిఎస్ యూ డిమాండ్.




**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఆగస్టు 31:**

రాష్ట్ర వ్యాప్తంగా 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను పెండింగ్ లో ఉంచటం సరైంది కాదని, వెంటనే నిధులను విడుదల చేయాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకపోవడన్నీ నిరసిస్తూ శనివారం తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.

ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను చెల్లించక పోవటం వలన విద్యార్థులపైన అదనపు ఆర్థిక భారం పడుతుందని అన్నారు. కాలేజీలలో యూనివర్సిటీలలో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, విద్యార్థులకు చెల్లించే మెస్ చార్జీలు ధరలకు అనుకూలంగా పెంచాలని, ఇంచార్జీ విసిలతో యూనివర్సిటీలను నడపడం సరైంది కాదని, రెగ్యులర్ వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తే. యూ పిడిఎస్ యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, గోపి, రాకేష్, బాలాజీ, భారత్, మణికంఠ, నితిన్, దర్శు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామల్లోనూ ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం.

- ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే మదన్మోహన్.
- వివేక్ ఆగ్రోస్ కంపెనీకి శంకుస్థాపన.






**వేగుచుక్క న్యూస్,కామారెడ్డి, ఆగస్టు 31:**

మారుమూల ప్రాంతాలలో కూడా ఎంప్లాయిమెంట్ కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యమని జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ అన్నారు. సదాశివనగర్ మండలం లింగంపల్లి %ు+××జ% ఇండస్ట్రియల్ పార్కులో శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ లతో కలిసి వివేక్ ఆగ్రోస్(బయో) ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యం కు అనుగుణంగా ఫ్యాక్టరీని ఏర్పాటుకు ముందుకు వచ్చిన వివేక్ ఆగ్రోస్ కంపెనీయాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. గాంధారి ప్రాంతం కాశ్మీర్ లాగా అందంగా కనబడుతుందని అన్నారు. జాతీయ రహదారికి దగ్గరలో ఉన్న ఈ ప్రాంతం పరిశ్రమల ఏర్పాటుకు మరొక రెండు, మూడు వేల ఎకరాల భూములను సేకరిస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా చాలా అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవితాలను బాగుపరిచే కార్యక్రమం ఇది అని అన్నారు. లింగంపల్లి జనగామ కారడ్పల్లి తోపాటు పరిసర గ్రామాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగి జీవన ప్రమాణాలు మెరుగైతాయని అన్నారు. ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని 250 నుంచి 300 మందికి ఉద్యోగాలు నేరుగా దొరుకుతుందని అన్నారు. చదువుకున్న వారితో పాటు చదువు లేని వారికి కూడా కంపెనీలో లేబర్ ఉద్యోగాలు దొరుకుతాయని, ఈ నియోజకవర్గంలో ఇది మొదటి ఫ్యాక్టరీ అని 20 ఎకరాల్లో ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని అన్నారు. దీనిని చూసి ఇతర కంపెనీలో ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తాయని అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు దొరకడంతో పాటు రైతుల ఉత్పత్తులకు గిరాకి పెరుగుతుందని రైతులు దీనికి సపోర్ట్ చేయాలని అన్నారు. తాను గతంలో భూములు ఇచ్చిన రైతుల తరపున సొంతగా 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి కోర్టులో రైతులకు మేలు జరిగేలా చూశానని అన్నారు. ఫ్యాక్టరీలో నిర్మాణం వలన ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా లోకల్ గానే గౌరవంగా తలెత్తి బతికేలా ఉపాధి పొందవచ్చు అని అన్నారు

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 675 ఎకరాలలో ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయడం జరిగిందని పారిశ్రామిక ప్రగతితో సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఇక్కడ ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ నిర్మాణం వలన స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. యువతకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలలో నియమించాలని సూచించారు.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి.

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 31:**

గోశాల రోడ్ కమాన్ నుండి దేవి రోడ్డు వరకు రోడ్డుపై కూరగాయలు అమ్ముతున్న వర్తకులను నగరంలోని వివిధ మార్కెట్లకు తరలించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య కోరారు. ఈ మేరకు శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ మంద మకరందకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓమయ్య మాట్లాడుతూ, నిజామాబాద్ నగర పాలక సంస్థ ఏర్పడి దాదాపు 23 సంవత్సరాలు దాటుతున్న నేటికీ రోడ్లు మున్సిపల్ రోడ్ల కంటే అధ్వానంగా ఉన్నాయని, రోడ్ల వెడల్పు, స్ట్రీట్ వండర్స్ కు సరైన సౌకర్యాలు కల్పించడంలో స్థానిక పాలకవర్గం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా కమిషనర్ చొరవ తీసుకొని రోడ్లపై కూరగాయలు అమ్మే వర్తకులకు సరైన సౌకర్యాలు కల్పించాలని, నగరంలోని గాంధీ గంజ్ హమాల్వాడి చౌరస్తా సుభాష్ నగర్ పులాంగ్, కోట గల్లి లలో కూరగాయల వార్తలకు స్థలాన్ని కేటాయించి షెడ్యూలు నిర్మాణం చేసిన అవి నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు వడ్డాలుగా తయారైనాయని వాటితో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అందుబాటులో కూరగాయలు పండ్లు ఉండే విధంగా స్ట్రీట్ వండర్స్ ను పంపాలని అన్నారు. రోడ్డుపై కూరగాయలమ్మటం వల్ల నిజామాబాద్ నగర ప్రజలకు అసౌకర్యం, జిల్లా నలుమూలల నుండి వచ్చే ప్రజలు ట్రాఫిక్ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొంతమంది వ్యాపారస్తులు రోజు కూరగాయలు అమ్ముకునే కార్మికుల దగ్గర దుర్మార్గంగా వసూలు చేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెజిటేబుల్ వండర్స్ యూనియన్ కార్యదర్శి సలీం, కండ్లకోయ ప్రసాద్, కోశాధికారి సాయిలు, అశోక్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.



## రిమార్కు లేకుండా విధుల నిర్వహణ ఆదర్శం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఆగస్టు 31:**

**డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు. పదవి విరమణ పొందిన సియస్బి ఎస్ఐ సిహెచ్. బాల్ సింగ్ నాయక్ కు సన్మానం.**

ఉద్యోగులు ఎలాంటి రిమార్కు లేకుండా విధుల నిర్వహణ ఆదర్శం అని నిజామాబాద్ డిసిపి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు అన్నారు. పదవి విరమణ పొందిన సియస్బి ఎస్ఐ సిహెచ్. బాల్ సింగ్ నాయక్ కు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటిరిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని, ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని అన్నారు. వారు డిపార్టుమెంటల్ కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి అయురారోగ్యాలతో ఉండాలని, పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోల్లు సందర్భంగా పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, బషీర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఎస్.ఐలు సంతోష్ రెడ్డి, సాయన్న, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, బాల్ సింగ్ నాయక్ కుటుంబ సభ్యులు హజరయ్యారు.

## వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఆగస్టు 31**



**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు. క్షేత్రస్థాయి అధికారులతో వీ.సీ ద్వారా సమీక్ష.**

: సీజనల్ వ్యాధుల నియంత్రణే లక్ష్యంగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా మండలాల ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, పంచాయతీల కార్యదర్శులతో సమీక్ష జరిపారు. జిల్లాలో ఎక్కడ కూడా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు వంటి వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని, దోమల నివారణకు అన్ని నివాస ప్రాంతాలలో ఫాగింగ్ చేయించాలని, నిలువ నీరు ఉన్న చోట, మురుగు కాలువలలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రోజువారీగా పీ.హెచ్.సీ ల నుండి సీజనల్ వ్యాధులకు సంబంధించిన కేసుల నమోదు వివరాలను తెప్పించుకుని, ఎక్కడైనా డెంగీ కేసులు నమోదైతే చుట్టుపక్కల అన్ని నివాస గృహాల వద్ద నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బైటెక్స్, టేమీఫోస్, ఫైరిత్రాన్, మెలాథీన్ మందులను అన్ని గ్రామపంచాయితీలలో అందుబాటులో ఉంచుకోవాలని, వారానికి కనీసం రెండు పర్యాయాలు తప్పనిసరిగా పిచికారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న రోజులలో సీజనల్ వ్యాధులు మరింతగా ప్రబలేందుకు ఆస్కారం ఉన్నందున, అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తతో కూడిన చర్యలు చేపట్టాలని హితవు పలికారు. ఎక్కడ కూడా తాగునీరు కలుషితం కాకుండా నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# అశ్వత్థామ పాత్రలో అమితాబ్



డూప్‌గా ఏడడుగుల సునీల్ కుమార్ 'కల్కి 2898 ఎడి' చిత్రంలో ఏడడుగుల అశ్వత్థామపాత్ర ప్రేక్షకుల్ని ఎంతగానో మెప్పించింది. అమితాబ్ బచ్చన్ ఆ పాత్రలో ఎంతగా ఒదిగిపోయారు. ద్వాపర యుగం నాటి పాత్ర కాబట్టి సినిమాలో మిగిలిన అన్ని పాత్రలు ఇప్పటి ఎత్తులో ఉన్నా అమితాబ్ 7 అడుగుల ఎత్తులో కనిపిస్తారు.ఆ పాత్ర ప్రేక్షకుల్ని ఎంతగానో ఆకర్షించింది. ఇదంతా గ్రాఫిక్ మాయాజాలం అనుకున్నారంతా. కానీ నిజంగానే అంత ఎత్తున్న ఆర్టిస్ట్ ఆ పాత్రను పోషించారు. అంటే అమితాబ్ బచ్చన్‌కు డూప్‌గా చేశారు. ఇందులో అమితాబచ్చన్‌కి డూప్‌గా జమ్మూ కశ్మీర్‌కు చెందిన సునీల్ కుమారం ఎత్తు ఏడు అడుగులు ఏడు అంగుళాలు. జమ్మూలోని పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తున్నాడు. సినిమాలపై ఉన్న ఆసక్తితో ప్రయత్నాలు చేశారు. కల్కి సినిమాతోపాటు పలు హిందీ సినిమాల్లో అవకాశం అందుకున్నారు. ప్రస్తుతం వరుసగా చిత్రాల్లో నటిస్తున్న సునీల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'కల్కి' చిత్రీకరణ అనుభవాలను పంచుకున్నాడు. 'చిన్నప్పటి నుంచి నేను అమితాబ్ సర్ ఫ్యాన్. నేను మాత్రమే కాకుండా నా కుటుంబ సభ్యులు మొత్తం అమితాబ్ జీ ఫాన్సే. అలాంటి అమిత్ జీ కి డూప్‌గా నటించాలి అన్నప్పుడు సర్‌ప్రైజ్ అయ్యాను. కల్కి సినిమా సెట్స్‌లో మొదటి రోజు అడుగు పెట్టిన విషయం ఎప్పటికి మరచి పోలేను. ప్రభాస్, అమితాబ్ గారు కలిసి కూర్చుని ఉన్నారు. నన్ను చూడగానే నా వద్దకు వచ్చి మాట్లాడారు.



# రిషబ్‌తో కలిసి ఎన్టీఆర్ అడుగులు

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నందమూరి తారక రామారావు, కన్నడ స్టార్ నటుడు, దర్శకుడు రిషబ్ షెట్టి ఒకే చోట కలిశారు. ప్రస్తుతం దేవర షూటింగ్ కంప్లీట్ చేసుకున్న తారక్ గాయం కారణంగా రెస్ట్ తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే గాయం నుంచి కోలుకోక ముందే అత్యవసర పనిమీదా మంగుళూరు వెళ్లినట్టు తెలుస్తుంది.తారక్ నేడు మంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో నడుచుకుంటూ వస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. అయితే తారక్‌తో పాటు ఎయిర్‌పోర్ట్‌లో ఇంకో స్టార్ నటుడు కూడా ఉన్నాడు. అతడే రిషబ్ షెట్టి. కాంతారతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ నటుడు తారక్‌తో కలిసి ఎయిర్‌పోర్ట్‌లో వస్తున్నట్లు ఈ ఫొటోలు ఉన్నాయి. అయితే వీళ్లు ÷÷-లట్ లో క్యాజువల్ గా కలిశారా లేక ఇద్దరూ కలిసే వెళ్లారా అనేది తెలియాల్సి ఉంది.

ఇక వీళ్లిద్దరూ ఒకే ఫ్రేమ్ లో కనిపించడంతో అటు తారక్ ఫ్యాన్స్‌తో పాటు ఇటు రిషబ్ ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు. మరోవైపు ఎన్టీఆర్ తన అమ్మమ్మ ఊరు వెళు తున్నట్లు సమాచారం. తారక్ అమ్మమ్మ వాళ్ల ఊరు మంగుళూరు దగ్గరలోని కుందాపుర. రిషభ్ శెట్టిది కూడా అదే ఊరు. దీంతో ఈ ఇద్దరికి మంచి బాండ్ ఏర్పడింది. ఇదిలావుంటే తాజాగా కాంతారా ప్రీక్వెల్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. రిషబ్ షెట్టికి తారక్‌తో ఉన్న రిలేషన్‌షిప్ వలన కాంతార ప్రీక్వెల్‌లో ఎన్టీఆర్ అతిథి పాత్రల్లో నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# పనిచేసే చోట రక్షణ ఉండాల్సిందే

35 చిన్న కథకాదు..పెద్ద సందేశం అంటున్న నివేదా

నివేదా థామస్ , విశ్వదేవ్ ఆర్, ప్రియదర్శి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం '35 చిన్న కథ కాదు నందకిశోర్ ఇమాని దర్శకత్వం వహించారు. రానా నిర్మాత. తెలుగు, తమిళ్, మలయాళంలో సెప్టెంబర్ 6న విడుదల కానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా నివేదా మీడియాతో ముచ్చటించారు. '35 చిన్న కథ కాదు' చాలా సింపుల్ స్టోరీ. సరస్వతి పాత్రను పోషించాను. ఇలాంటి పాత్రలు చేయాలని నాకు మొదటి నుంచి ఆసక్తి. తెరపై మీరు నివేదాను చూడరు.. సరస్వతినే చూస్తారని నివేదా అన్నారు. ఇందులో విద్యావ్యవస్థ గురించి గొప్పగా చూపించారు. అలాగే చిన్నచిన్న ఆనందాలను చూపించారు. కరెంట్ పోయినప్పుడు క్యాండిల్ పెట్టుకొని అన్నం తినడం.. ఇలాంటి సన్నివేశాలు ఉన్నాయి. సాధారణంగా ఇలాంటి సీన్స్ మలయాళం చిత్రాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే మలయాళం సినిమాలు వేరే భాషలో డబ్బింగ్ చేయడం కొంచెం కష్టం. ఈ సినిమా తిరుపతి నేపథ్యంలో సాగుతుంది. వెంకటేశ్వరస్వామి కూడా ఓ పాత్రలా చూపించాం. ఒక కుటుంబంలో ఉండే చిన్నచిన్న అపార్థాలు ఎక్కడికి దారితీశాయి అనేది కథ. అమ్మ తన ప్రేమతో ఆ కుటుంబాన్ని ఎలా తీర్చిదిద్దుకుంది అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. కె.విశ్వనాథ్ చిత్రం చూసినట్లు ఉంటుంది. భార్యాభర్తల మధ్య బంధానికి అందరూ కనెక్ట్ అవుతారు. '35' అంటే మార్కులకు సంబంధించినదే ..అందరూ అదే అనుకుంటారు. కానీ, ఇది మార్కులతో పాటు పిల్లలకు సంబంధించినది. వాళ్లకు లెక్కల్లో వచ్చే మార్కుల చుట్టూ కథ తిరుగుతుంటుంది. పిల్లలు అడిగే కొన్ని ప్రశ్నలకు మనకు కూడా సమాధానం తెలియదు. మన దేశంలో 20 ఏళ్లు దాటిన అమ్మాయిని అడిగే మొదటి ప్రశ్న 'పెళ్లి ఎప్పుడు చేసుకుంటావ్?'. అలాంటప్పుడు నేను 20 ఏళ్లు దాటాక తల్లి పాత్ర పోషిస్తే తప్పేముంది. దీని ప్రభావం నా తర్వాత సినిమాలపై పడుతుందని ఆలోచించాను కానీ.. ప్రేక్షకులకు నేను అన్నిరకాల పాత్రలు చేస్తానని తెలియాలి కదా. ఈ పాత్రకు నివేదా మాత్రమే న్యాయం చేయగలదు అని దర్శకులు అనుకుంటే అది ప్రశంసతో సమానం.

ఒకేతరహా పాత్రలు చేయాలని నేను అనుకోను. ఇందులో మొత్తం 60 మంది పిల్లలు ఉన్నారు. వాళ్లందరూ హీరోలే. తిరుపతి యాస కోసం శిక్షణ తీసుకున్నా. నెల రోజుల పాటు ప్రతిరోజు ఉదయం ట్యూషన్ చెప్పారు. చిన్నచిన్న పాయింట్లతో సహా అన్నీ నేర్పించారు. ప్రస్తుతం హేమ కమిటీ నివేదిక సంచలనం సృష్టిస్తోంది. నేను 'అమ్మ'లో ఓ సభ్యురాలిని. హేమ కమిటీ నివేదికలో వెలుగుచూసిన అంశాలు చాలా బాధాకరం. వాటి గురించి చాలా ఆలోచించాను. మా కుటుంబంతో కూడా చర్చించాను. అలా ఎందుకు జరిగిందో అర్థం చేసుకోవాలని ఎంతోమందితో చర్చించా. డబ్ల్యూసీసీని ఈ విషయంలో ప్రశంసించాలి. వాళ్ల చొరవ వల్లే ఇది సాధ్యమైంది. మహిళలకు పనిచేసే చోట భద్రత కల్పించడం కనీస అవసరం. దీని గురించి నేనూ రిక్వెస్ట్ చేశాను.

# హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నా..మోహన్ లాల్



జస్టిస్ హేమ కమిటీ నివేదిక మలయాళ చిత్రపరిశ్రమను కుదిపేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కేవలం 'అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్' ను లక్ష్యంగా చేసుకోవద్దని 'అమ్మ' మాజీ అధ్యక్షుడు మోహన్ లాల్ విజ్ఞప్తి చేశారు. హేమ కమిటీ నివేదికను స్వాగతిస్తున్నామని. ఆ నివేదికను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైనదేనన్నారు. అన్ని ప్రశ్నలకు 'అమ్మ' సమాధానం ఇవ్వడం సాధ్యం కాదన్నారు. మలయాళ చిత్రపరిశ్రమ.. చాలా కష్టపడి పనిచేసే పరిశ్రమ అని, ఇందులో చాలామంది ఉన్నారని, అందరినీ నిందించలేమని తెలిపారు. ఈ వ్యవహారంలో దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో దయచేసి పరిశ్రమను నాశనం చేయకండని విజ్ఞప్తి చేశారు. దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఇటీవలే 'అమ్మ' అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

# 2న గబ్బర్ సింగ్ రీరిలీజ్





ఆనాటి విశేషలు పంచుకున్న హరీష్ శంకర్, బండ్ల పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన సూపర్‌హిట్ మూవీ 'గబ్బర్ సింగ్' 2012లో విడుదలై పవన్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచి కలెక్షన్ల వర్షం కురిపించింది. తాజాగా ఈ చిత్రం మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. పవన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న 'గబ్బర్ సింగ్' రీ-రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు హరీశ్ శంకర్, చిత్ర నిర్మాత బండ్ల గణేశ్ మీడియాతో ముచ్చటించారు. 'సోషల్‌మీడియా విస్తృతంగా వ్యాప్తి చెందిన ఈరోజుల్లో 'గబ్బర్‌సింగ్' రిలీజ్ అయి ఉంటే ఎంత బాగుండేదో అని నా మనసులో ఎప్పటినుంచో ఒక చిన్న వెలితి ఉండేది. ఆ వెలితి ఇప్పుడు తీరింది. నాకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిన ఈ టీమ్‌కు ధన్యవాదాలు. 'గబ్బర్ సింగ్' అంటేనే ఒక చరిత్ర. అందులో ఎలాంటి సందేహం లేదు. మా జీవితాలను మార్చేసిన చిత్రమిది. ఈ సినిమా మేము ఊహించిన దానికంటే భారీ విజయాన్ని అందుకుంది. ఎక్కడికి వెళ్లినా అభిమానాన్ని చూపించారు. ఈ సక్సెస్ అందరికంటే బలంగా కోరుకున్న వ్యక్తి బండ్ల గణేశ్. ఈ సినిమా సక్సెస్ ఊహించిన తొలి వ్యక్తి పవన్‌కల్యాణ్. డబ్బింగ్ సమయంలోనే ఆయన ఇది పక్కా బ్లాక్‌బస్టర్ అన్నారు. ఇది ఎవర్‌గ్రీన్ మూవీ' అని హరీశ్ శంకర్ తెలిపారు.

'నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే. పవన్‌కల్యాణ్ నాకు బతుకునిచ్చారు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. నేను ఆర్థికంగా ఏ స్థాయికి వెళ్లినా పవన్ లేకపోతే ఈ పేరు, క్రేజ్ ఉండేది కాదు. 'చింతకాయల రవి' నుంచి నాకు హరీశ్‌తో సత్సంబంధాలు ఉండేవి. ఒకరోజు పవన్ నన్ను పిలిచి.. 'నేను సినిమా చేస్తా. నువ్వు నిర్మాతగా ఉంటావా అని అడిగారు'. నన్ను నిర్మాతగా చేసిన ఆయనకు పాదాభివందనం. 'గబ్బర్‌సింగ్' ఒక చరిత్ర. పవన్‌కల్యాణ్ అభిమానులకు ఈ సినిమా ఎంతో ప్రత్యేకమైనది. ఆయనతో 'తీన్‌మార్' చేశా. పవన్ గొప్ప మానవత్వం, నిజాయతీ, నిబద్ధత కలిగిన వ్యక్తి. నీతి పరుడు. దేశంలోనే అత్యధిక పారితోషికం అందుకుని, సంతోషంగా జీవితాన్ని కొనసాగించే నటుడు పవన్‌కల్యాణ్. జనం కోసం తన కుటుంబాన్ని వదిలేసి పోరాడుతున్నారు. దాదాపు 10ఏళ్లు ప్రజల కోసం పోరాడి ఈ రోజు ఒక స్థాయికి వచ్చారు. పవన్‌తో గబ్బర్‌సింగ్ చేయడం నా అదృష్టం. రీ రిలీజ్‌కు ఏడాది నుంచే ప్లాన్ చేస్తున్నా. గుజరాత్‌లో షూట్ చేస్తున్నప్పుడు పవన్ గుర్రంపై నుంచి కిందపడ్డారు. ఆరోజు నాకు గుండె ఆగిపోయింది. షూట్‌లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. దర్శకుడు ఏం చెబితే ఆయన చేశారు. రీ రిలీజ్ టికెట్లు కోసం చాలామంది ఫోన్లు చేస్తున్నారు.